డిసెంబర్ 7న జిల్లాలో సీఎం పర్యటన

● అధికారుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, నవంబర్28 : డిసెంబర్ 7న జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి నల్లగొండ మెడికల్ కళాశాల భవనం ప్రారంభించడంతో పాటు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును జిల్లా ప్రజలకు అంకితం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్జీ కళాశాల మైదానంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ పట్టణంలో రూ.110 కోట్ల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాల భవనానికి సీఎం శంకుస్థాపన చేస్తారని చెప్పారు. పాత టౌన్‌హాల్లో గ్రంథాలయ భవనానికి, రూ.100 కోట్లతో లతీఫ్‌సాబ్ దర్గా, బ్రహ్మంగారి గుట్ట ఘాట్‌రోడ్డులకు శంకుస్థాపన చేసేలా అంచనాలు రూపొందించినట్లు వెల్లడించారు. త్వరలో రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై అధికారులు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ రాములు నాయక్, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

● జేడీఏ శ్రవణ్‌కుమార్

ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ, నవంబర్ 28: ఎరువుల డీలర్లు, రిటైల్ వ్యాపారులు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్‌కుమార్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పకుండా రసీదు ఇవ్వాలని, వాటిని రైతులు భద్రంగా దాచుకోవాలని సూచించారు. వానకాలం సీజన్‌లో పొలాలు కోసిన రైతులు వరికొయ్యలను తగులబెట్టవద్దని, వాటిని భూమిలో కలియదున్నాలని సూచించారు. ఆయన వెంట ఏడీఏ దేవ్‌సింగ్, ఏఓ సైదానాయక్, ఏఈఓ గోపి, రైతులు ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : యూటీఎఫ్

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కేజీబీవీ కాంట్రాక్ట్ బోధన, బోధనేతర సిబ్బంది

గుర్రంపోడ్, నవంబరు 28: కేజీబీవీ ఉద్యోగులకు అందరితో సమాన వేతనాలు చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు కె.మధుసూదన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల కాంట్రాక్ట్ బేస్డ్ బోధన, బోధనేతర సిబ్బంది మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి బి.సైదులు, ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, నాయకులు యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో హనుమత్ గాయత్రి యజ్ఞం

రామగిరి, నవంబర్ 28: నల్లగొండ తులసీనగర్‌లోని భక్తాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం హనుమత్ గాయత్రి యజ్ఞం శాస్త్రోక్తంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష మద్దిమడుగు గురుస్వామి జైరామ్ పర్యవేక్షణలో హనుమాన్ ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం, అర్చనలు నిర్వహించారు. అంతకు ముందు తెల్లవారుజామున మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. ఏఎస్పీ రాములునాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ మాలధారులు, భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి దేవాలయంలో ప్రత్యేక భజనలు చేశారు. దేవాదాయశాఖ సూపర్‌వైజర్ బి.సుమతి, ఆలయ మేనేజర్ కుశలయ్య, అర్చకులు శివప్రసాద్‌శర్మ, హరీశ్ శర్మ, హనుమంతాచార్యులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం, నవంబర్ 28: మండలంలోని బొర్రాయిపాలెంలోనిశ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో 23 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠకు గురువారం ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో 108 మంది అయ్యప్ప, శివ, ఆంజనేయ మాలధారులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ బిట్టు వసంతరకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హాలియా, నిడమనూరు మార్కెట్ కమిటీల చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దుకాణాల సముదాయం ప్రారంభం

కూరగాయల షాపులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మాల్, నవంబర్ 28 : చింతపల్లి మండలంలోని మాల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మించిన కూరగాయల దుకాణాల సముదాయాన్ని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ గురువారం ప్రారంభించారు. దుకాణాలను కూరగాయల వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలూ సంజీవరెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ కొండూరి భవానీ పవన్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ : బీఆర్ఎస్ కార్యాలయంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ క్లాక్‌టవర్ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మిర్యాలగూడ : బాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

జ్యోతిబాపూలేకు ఘన నివాళి

● జిల్లా వ్యాప్తంగా జ్యోతిబాపూలే వర్ధంతి

నల్లగొండలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

పెద్దవూర : బాపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

నల్లగొండ రూరల్,నవంబర్ 28: మహాత్మా జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండ గడియారం సెంటర్‌లో బాపూలే విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. కార్యక్రమంలో కందిసూర్యనారాయణ, కాసోజు విశ్వనాథం, మల్లన్న, కాశయ్యగౌడ్, శంకర్, వేణు యాదవ్, వంగూరు నారాయణ, గుండు వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల రమేశ్‌గౌడ్, బక్కతట్ల వెంకన్న, నేలపట్ల సత్యనారాయణ, సాయిబాబా, ఆదినారాయణ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాపూలే

● మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి

మిర్యాలగగూడ/నకిరేకల్/నీలగిరి, నవంబర్ 28 : అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్థాపనకు నిరంతరం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి కొనియాడారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నకిరేకల్‌లోని పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ క్లాక్‌టవర్ వద్ద బాపూలే విగ్రహానికి కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే దంపతులు అనేక సంస్కరణలు చేపట్టి సామాజిక విప్లవానికి బాటలు వేశారని, స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యమత్యం, మానవత్వంతో కూడిన సమసమాజాన్ని ఆకాక్షించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలితాహతీరాంనాయక్, నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ధనావత్ వీరనాయక్, ధనావత్ ప్రకాశ్‌నాయక్, శ్రీను, నాగునాయక్, సైదానాయక్, శ్రీను, వినోద్‌నాయక్, ఫయాజ్, కృష్ణనాయక్, నకిరేకల్‌లో బీఆర్ఎస్ నకిరేకల్, కేతెపల్లి మండలాల అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమ యాదగిరి, మాజీ జడ్పీటీసీ పెండెం సదానందం, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, నాయకులు సామ శ్రీనివాస్‌రెడ్డి, గొర్ల వీరయ్య, కొండ వినయ్, కౌన్సిలర్ పల్లె విజయ్ పాల్గొన్నారు.

దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి/ నీలగిరి, నవంబర్ 28 : తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం నల్లగొండలో నిర్వహించే దీక్షా దివస్‌కు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. 2009 నవంబర్ 29న ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం వల్లే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ప్రకటించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, నాయకులు మెరుగు గోపీనాథ్, తుమ్మల లింగస్వామి, భీమనపల్లి నగేశ్ ఉన్నారు.మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ నుంచి నల్లగొండకు బైక్ ర్యాలీ : మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 28: నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే దీక్షాదివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణం నుంచి నల్లగొండ వరకు బైక్ ర్యాలీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలి

శాలిగౌరారం/నాంపల్లి/మర్రిగూడ : నల్లగొండ పట్టణంలో శుక్రవారం నిర్వహించే దీక్ష దివస్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పార్టీ శాలిగౌరారం, నాంపల్లి, మర్రిగూడ మండలాధ్యక్షులు అయితగోని వెంకన్నగౌడ్, గుమ్మడపు నర్సింహారావు,తోటకూరి శంకర్‌యాదవ్ కోరారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆయన వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, దాపరి వెంకన్న ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి

ఇరుముడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, నవంబర్ 28 : హాలియాలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు మేడేపల్లి మోహన్‌రావు, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, అంజిబాబు, హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

కేజీబీవీలో బియ్యం పరిశీలిస్తున్న శ్రీనివాస్

త్రిపురారం, నవంబర్ 28: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం మండలంలోని కంపసాగర్ మోడల్‌స్కూల్, కేజీబీవీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్, వంట గదులను పరిశీలించారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు భోజనంతోపాటు జావా, సాయం త్రం అల్పాహారాన్ని అందించాలని సూచించారు. భోజనానికి నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని ఎస్ఓ విజయలక్ష్మిని ఆదేశించారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. ఆయన వెంట డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం హరీశ్, డీటీసీఎస్ దీపక్, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయకుమారి, ఎంఈఓ రవినాయక్, భరద్వాజ్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

మాడ్గులపల్లి : మండలంలోని గారకుంట పాలెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఆయన వెంట ఏపీఎం చంద్రశేఖర్, వీఓఏ సోమయ్య, కమిటీ సభ్యులు ఉన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

డీవీఎం కళాశాలల్లో పరీక్షలను పరిశీలిస్తున్న ఎంజీయూ రిజిస్ట్రార్ రవి, సీఓఈ ఉపేందర్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 28: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో గురువారం నుంచి డిగ్రీ సెమిస్టర్ 3, 5 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, పరీక్షల నియంత్రణాధికారి జి.ఉపేందర్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని, మాల్ ప్రాక్టీస్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ, నవంబర్ 28: పట్టణంలోని 33/11కేవీ ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ హనుమాన్‌పేట ఫీడర్, అశోక్ నగర్ ఫీడర్ పరిధిలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున ఆయా పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ నుంచి జనతా బుక్‌స్టాల్ వరకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అనుమతి లేని లేఅవుట్‌లో ప్లాట్లు కొనొద్దు

● ఎంపీఓ రవికుమార్

స్థానికులతో వివరాలు తెలుసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి లక్ష్మి

మర్రిగూడ, నవంబర్ 28 : అనుమతి లేని లేఅవుట్ నుంచి ప్లాట్లు కొనుగోలు చేయవద్దని, అలా చేస్తే కొనుగోలుదారులే నష్టపోతారని ఎంపీఓ రవికుమార్ అన్నారు. గట్టుప్పల్ మండలంలోని అంతంపేటలో సర్వే నంబర్ 24లోని వ్యవసాయభూమిని లేఅవుట్ చేయకుండా, అనుమతి తీసుకోకుండానే నిబంధనలకు విరుద్ధంగా గుంటల లెక్కన అమ్ముతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుండడాన్ని గురువారం నమస్తే తెలంగాణ వెలుగులోకి తీసుకొచ్చింది. 'గుట్టుచప్పుడు కాకుండా గుంటల లెక్కన' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎంపీఓ వివరాలు సేకరించాలని పంచాయతీ కార్యదర్శి లక్ష్మిని ఆదేశించారు. దాంతో కార్యదర్శి సదరు భూమి వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. లే అవుట్ చేయకుండా వ్యవసాయ భూమిని విక్రయిస్తున్న విషయం వాస్తవమేనని గ్రామస్తులు ఆమెకు తెలిపారు. ఈ విషయమై తాసీల్దార్ రాములు మాట్లాడుతూ వ్యవసాయ భూమికి స్లాట్ బుక్ చేసుకుంటే గుంటల లెక్కననైనా రిజిస్ట్రేషన్ చేస్తామని, కోర్టు కేసులేవైనా ఉంటే ఆపుతామని చెప్పారు. కొనుగోలు దారులు మాత్రం అనుమతులు ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచించారు.

కుష్టు సర్వేలో మచ్చలున్న వారిని గుర్తించాలి

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్

మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

నీలగిరి, నవంబర్ 28 : జిల్లాలో డిసెంబర్ 2 నుంచి ప్రారంభం కానున్న కుష్టు సర్వేలో భాగంగా శరీరంపై మచ్చలున్న ప్రతి ఒక్కరినీ గుర్తించి, అనుమానం వస్తే టెస్టులు చేయించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. గురువారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్నదన్నారు. దాని నియంత్రించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి రుద్రాక్షి దుర్గయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రొగ్రామ్ అధికారులు డాక్టర్ కళ్యాణచక్రవర్తి, డాక్టర్ అరుంధతి, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు ఉన్నారు.

61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలి

నీలగిరి, నవంబర్ 28 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని వీఆర్ఏ జేఏసీ కన్వీనర్ వంగూరి రాములు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వీఆర్ఏల వారసుల జిల్లా కమిటీ సమావేశం స్థానిక మున్సిపల్ పార్కులో నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల సాధనకు డిసెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా, 3 నుంచి 10 వరకు ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించాలని తీర్మానించారు. నగేశ్‌కుమార్, జాని, మహబూబ్ అలీ, శంకరయ్య, సుధాకర్, మట్టయ్య, రవి పాల్గొన్నారు.

నాస్ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి : డీఈఓ

రామగిరి నవంబరు 28 : ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 3,6,9 తరగతి విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసేందుకు నిర్వహించే నాస్ పరీక్షను పటిష్టంగా నిర్వహించాలని డీఈఓ భిక్షపతి సూచించారు. పట్టణంలోని డైట్ సమావేశ మందిరంలో గురువారం నాస్ పరీక్ష ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ శిక్షణకు ఆయన హాజరై మాట్లాడారు. డిసెంబరు 4న ఎంపిక చేసిన పాఠశాలల్లో పరీక్ష నిర్వహించాల్సిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్రోరియల్ అధికారి రామచంద్రయ్య, హెచ్ఎం కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నార్కట్‌పల్లి, నవంబర్ 28 : మండలంలోని ఏపీ లింగోటం వద్ద జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల పట్టణానికి చెందిన కేదారి విష్ణు, గోపగోని రామకృష్ణ బైక్‌పై నకిరేకల్ పట్టణానికి వెళ్లారు. పని పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా ఏపీలింగోటం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దాంతో కేదారి విష్ణు(20) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. రామకృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెన్నాసిమెంట్ అభిప్రాయ సేకరణ రెండోసారి వాయిదా

దామరచర్ల, నవంబర్ 28: పెన్నాసిమెంట్ కర్మాగారం మైనింగ్ విస్తీర్ణం, ఉత్పత్తి సామర్థ్యం పెంపుదల కోసం ఈ నెల 29న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ మరోసారి వాయిదాపడింది. అదాని కొనుగోలు చేసిన పె